సాక్షి నల్లగొండ

శనివారం । 23 । సెప్టెంబర్ । 2023



వజ్రాల పేరిట కుచ్చుటోపీ

వజ్రాల విక్రయం పేరిట ఓ ముఠా అమాయకుల నుంచి రూ.లక్షలు వసూలు చేసి కుచ్చుటోపీ పెట్టింది. - 8లో



24న 'రైస్ మిల్లర్స్' ఎన్నికలు

మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నికలు 24వ తేదీన నిర్వహించాలని పాలకవర్గం నిర్ణయించింది. - 8లో



సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి

సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని ఎల్ఐసీ ఏజెంట్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్వీ ఎన్ రెడ్డి అన్నారు. - 8లో

న్యూస్‌రీల్

ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల గడువు పొడిగింపు

నల్లగొండ: ప్రస్తుత విద్యాసంవత్సరానికి సంబంధించి ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు ఈనెల 30 వరకు గడువు పొడించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అడ్మిషన్లు పెరిగేలా చూడాలని కోరారు.

హక్కుల పరిరక్షణకు కదలిరావాలి



సమావేశంలో మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

నల్లగొండ టౌన్: మహిళా హక్కుల పరిరక్షణ కోసం మహిళలు ఐక్యంగా కదలిరావాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా అక్టోబర్ 5న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి మహిళలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, పోలబోయిన వరలక్ష్మి, తుమ్మల పద్మ, భూతం అరుణ ఉన్నారు.

జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

నల్లగొండ టూటౌన్: ఈనెల 24 నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్‌పూర్‌లో నిర్వహించనున్న బీసీ రాయ్ ట్రోఫీ జాతీయ స్థాయి జూనియర్ బాలుర ఫుట్‌బాల్ పోటీలకు ఉమ్మడి జిల్లా నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎంపికైనట్లు ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామానికి చెందిన రాచూరి వెంకటసాయి, పీఏపల్లి మండలం కేష్‌నేపల్లి గ్రామానికి చెందిన రమావత్ దినేష్ ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, అధ్యక్షుడు బండారు ప్రసాద్, బొమ్మపాల గిరిబాబు అభినందించారు.

24న బాల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలంలో ఈనెల 30 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న రాష్ట్ర అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌నకు ఉమ్మడి జిల్లా బాలబాలికల జట్ల ఎంపిక పోటీలు ఈనెల 24న నల్లగొండలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో నిర్వహించనున్నట్లు బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బయ్యన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2008 జనవరి 2 తరువాత జన్మించిన వారు అర్హులని, ఆధార్ కార్డు, రెండు పాస్ సైజ్ ఫొటోలతో హాజరు కావాలని, పూర్తి వివరాలకు సెల్ : 9441364104 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

బీసీలకు సబ్ కోటా కేటాయించాలి



కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న బీసీ నాయకులు

నల్లగొండ టౌన్: మహిళా బిల్లులో బీసీలకు సబ్ కోటా కేటాయించాలని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల దీపేందర్ డిమాండ్ చేశారు. బీసీలను పాలకులు పట్టించుకోకపోవడాన్ని ఖండిస్తూ శుక్రవారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని మర్రిగూడ చౌరస్తాలో గల బుద్ధుడు, అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఎదుట బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎలిజాల వెంకటేశ్వర్లు, వనం వెంకటేశ్వర్లు, రమేష్ శ్రీకాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విశేషంగా నిత్యకల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మి, చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణాన్ని శుక్రవారం విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, సహస్ర, కుంకుమార్చనలు చేశారు. అనంతరం విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, రుత్విగ్వరణం, మాంగళ్యధారణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చెన్నూరు మట్టపల్లిరావు, ఈఓ నవీన్‌కుమార్ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి వీరేశం.. | బీఆర్ఎస్‌లోకి సోమన్న

ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామాలు

- నేడు వేముల వీరేశం.. త్వరలో ఏపూరి సోమన్న పార్టీ మార్పు
- ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసుకున్న నేతలు

సాక్షి ప్రతినిధి, నల్లగొండ: ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇద్దరు ఉద్యమ నేతలు పార్టీలు మారబోతున్నారు. ఒకరు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో, మరొకరు వైఎస్సార్‌టీపీ నుంచి అధికార పార్టీలో చేరనున్నారు. ఈ మేరకు నిర్ణయం తీసుకున్న వీరిద్దరు ఆయా పార్టీల్లో చేరేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోనున్నారు. ఉద్యమకారుడు, గాయకుడు, వైఎస్సార్‌టీపీ నాయకుడు ఏపూరి సోమన్న రెండుమూడు రోజుల్లో గులాబీ కండువా కప్పుకోనున్నారు. ఇద్దరు ఉద్యమ నాయకులు పార్టీలు మారాలని తీసుకున్న నిర్ణయం.. ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామంగా చెప్పుకోవచ్చు.

ఢిల్లీకి వెళ్లిన వీరేశం.. కేటీఆర్‌ను కలిసిన సోమన్న

సాధారణ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో నకిరేకల్ టికెట్ తనకు కావాలని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆశించినా కుదరలేదు. సిట్టింగ్‌లకు టికెట్లు ఇస్తామని ప్రకటించిన బీఆర్ఎస్ అధిష్టానం.. నకిరేకల్‌కు ప్రస్తుత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేరునే ప్రకటించింది. దీంతో బీఆర్ఎస్‌ను వీడి, కాంగ్రెస్‌లో చేరాలని వీరేశం నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే శుక్రవారం ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. శనివారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారు. ఆయనతోపాటు నియోజకవర్గానికి చెందిన మరికొంత మంది బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఇక తెలంగాణ ఉద్యమకారుడు, గాయకుడు ఏపూరి సోమన్న త్వరలో బీఆర్ఎస్‌లో చేరబోతున్నారు. శుక్రవారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను హైదరాబాద్‌లో కలిసి చర్చించారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు.

పీడీఎస్‌యూ నుంచి..



వేముల వీరేశం

వేముల వీరేశం పీడీఎస్‌యూ సాధారణ సభ్యుడిగా చేరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరకు ఎదిగారు. ఆ తరువాత సీపీఐ(ఎంఎల్) జనశక్తి విప్లవ ఉద్యమంలోకి అడుగుపెట్టిన ఆయన.. మెదక్, రంగారెడ్డి జిల్లాల ప్రజా ఉద్యమాల బాధ్యతలు కూడా నిర్వర్తించారు. జైలు జీవితాన్ని అనుభవించారు. అనంతరం 2009లో తెలంగాణ ఉద్యమ పార్టీ అయిన బీఆర్ఎస్‌లో గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నేతృత్వంలో చేరారు. 2014 ఎన్నికల్లో నకిరేకల్ నుంచి అవకాశం రావడంతో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తరువాత 2018లో జరిగిన ఎన్నికల్లో వీరేశం ఓడిపోయారు. కాంగ్రెస్ అభ్యర్థి అయిన చిరుమర్తి లింగయ్య గెలుపొందారు. ఆ తరువాత చిరుమర్తి లింగయ్య బీఆర్ఎస్‌లో చేరారు. అప్పటి నుంచి నియోజకవర్గంలో వర్గపోరు మొదలైంది. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన వేముల వీరేశం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గం నుంచి తనకు బీఆర్ఎస్ నుంచి టికెట్ వస్తుందని ఆశించినా ఫలితం దక్కలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారు.

26 ఏళ్లుగా ఉద్యమాల్లో..



ఏపూరి సోమన్న

ఏపూరి సోమన్న 26 ఏళ్లుగా ప్రజా ఉద్యమాల్లో ఉన్నారు. 1997 అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యలో చేరిన ఆయన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతోపాటు బీసీ హక్కుల సాధన, వర్గీకరణ ఉద్యమాల్లో పాల్గొన్నారు. 2004 నుంచి గద్దర్‌తో కలిసి ప్రజా ఉద్యమాల్లో భాగస్వాములయ్యారు. 2019లో ఏపూరి జ్ఞాన చైతన్య యాత్ర పేరుతో కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ధిక్కార స్వరం వినిపించారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామానికి చెందిన ఏపూరి సోమన్న ప్రస్తుతం వైఎస్సార్‌టీపీ అధికార ప్రతినిధిగా ఉన్నారు. మంత్రి కేటీఆర్ పిలుపుతో బీఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు.

నల్లగొండను క్షయ రహిత జిల్లాగా మార్చాలి

- కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్



మాట్లాడుతున్న కలెక్టర్ కర్ణన్

నల్లగొండ: నల్లగొండను క్షయ (టీబీ) రహిత జిల్లాగా మార్చేందుకు సంబంధిత అధికారులు, డాక్టర్లు కృషిచేయాలని కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా వైద్యారోగ్య అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో డాక్టర్లు సమన్వయంతో టీబీని నివారించాలన్నారు. టీబీ నివారణకు ఏరియాల వారీగా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి మెడికల్ క్యాంపులో డయాబెటిస్, పోస్ట్ కోవిడ్, టీబీ కేసులు, కిడ్నీ, క్యాన్సర్, సీఓపీడీ, హెచ్ఐవీ ఇతర వ్యాధులు ఉన్నవారిని గుర్తించి వారికి తెమడ టెస్టులు చేయాలన్నారు. డెంగీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. డెంగీ కేసుల విషయంలో డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వైరల్ ఫీవర్ టెస్టులను పెంచాలన్నారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో డెంగీ నివారణకు లేబర్ అడ్డా వర్కర్లకు, హమాలీ వర్కర్లకు విధిగా పరీక్షలు చేయాలన్నారు. డాక్టర్లు పక్కా ప్రణాళిక ప్రకారం టీం వర్క్ చేయాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా ఆరోగ్య మహిళ శిబిరాల్లో ఎక్కువ సంఖ్యలో పరీక్షలు చేయడం శుభ పరిణామం అని అన్నారు. ఇందుకు కృషి చేసిన డాక్టర్లను కలెక్టర్ అభినదించారు. గణేష్ మండపాల వద్ద కూడా దోమలు లేకుండా ఫాగింగ్, ఇతర పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, తెలంగాణ రాష్ట్ర టీబీ ప్రోగ్రాం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, డిప్యూటీ డీఎంహెచ్ఓలు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ అరుంధతి, జిల్లా జాతీయ క్షయ నిర్మూలన ప్రోగ్రామ్ ప్రతినిధి డాక్టర్ స్టెల్లా, డాక్టర్ శ్రీ గుణ, మోత్కూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశానికి హాజరైన వైద్యారోగ్యశాఖ అధికారులు

మిర్యాలగూడను పరిశుభ్రంగా ఉంచాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- చెత్తతో నిండిపోయిన మురుగు కాల్వలోకి దిగి నిరసన



డ్రైయినేజీలోకి దిగి నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ పట్టణంలో అధ్వానంగా మారిన పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలో చెత్తతో పూడిపోయిన ప్రధాన మురుగుకాల్వలోకి శుక్రవారం ఆయన దిగి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని గాంధీనగర్, సీతారాంపురం, షాబునగర్, ముత్తిరెడ్డికుంట, హనుమాన్‌పేట మురుగు కాలువలు చెత్తా చెదారంతో పూడిపోయి మురుగునీరు సాఫీగా పోవకపోవడంతో దుర్వాసన వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో నీరు సాఫీగా పోవడంలేదని, దీంతో నీరు నిలువ ఉండి దోమలు వ్యాప్తి చెంది ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారినా పాలకులు పట్టించుకోవడంలేదని, ఎన్నికలపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని విమర్శించారు. తక్షణమే పూడి పోయిన కాలువలను శుభ్రం చేయాలని, లేకుంటే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతంరెడ్డి, చనగాని యాదగిరి, అంజాద్, పాదూరి గోవర్ధన, మాధవరెడ్డి, సత్యనారయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

వడివడిగా 'ఈకేవైసీ'



భీమారంలో ఈకేవైసీని పరిశీలిస్తున్న డీఎస్ఓ (ఫైల్)

ఆహార భద్రత కార్డుల వివరాలు	
మొత్తం కార్డులు	4,66529
లబ్ధిదారుల సంఖ్య	13,96,933
రేషన్ షాపులు	994

- రేషన్ లబ్ధిదారుల వేలిముద్రలు సేకరించాలని కేంద్రం ఆదేశం
- చౌకధరల దుకాణాల్లో కొనసాగుతున్న ప్రక్రియ
- కార్డుల్లోని సభ్యులందరి థంబ్ తీసుకుంటున్న డీలర్లు
- ఇప్పటివరకు 1.50 లక్షల మందికి ఈకేవైసీ పూర్తి

నల్లగొండ: ఆహార భద్రతా కార్డుల్లోని సభ్యులకు ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్(ఈకేవైసీ) చేయించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. దీంతో రేషన్ కార్డుల్లో పేర్లున్న సభ్యులంతా ఈకేవైసీ చేయించుకుంటు న్నారు. కేంద్రం ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈకేవైసీ ప్రక్రియ జిల్లాలో వేగంగా సాగుతోంది. రేషన్ షాపుల్లోనే డీలర్ల ద్వారా రేషన్ లబ్ధిదారుల థంబ్ సేకరించి ఈకేవైసీ చేస్తున్నారు. ఈ నెల బియ్యం పంపిణీ పూర్తి కాగానే ఈ ప్రక్రియను డీలర్లు ప్రారంభించారు. ఇప్పటివరకు లక్షా 50 వేల మందికి ఈకేవైసీ చేయించారు.

"రెండు మాసాల్లో పూర్తి చేస్తాం..

జిల్లాలో ఆహార భద్రత కార్డుదారుల ఈకేవైసీ ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఇప్పటికే జిల్లాలో లక్షా 50వేల మంది సభ్యుల వేలిముద్రలు సేకరించి ఈకేవైసీ చేశాం. మిగిలిన సభ్యుల ఈకేవైసీ కూడా రెండు మాసాల్లోగా పూరి చేస్తాం.

– వెంకటేశ్వర్లు, డీఎస్ఓ, నల్లగొండ

అయితే రాష్ట్రంలో ఈకేవైసీ అత్యధికంగా నమోదు చేసిన జిల్లాల్లో హైదరాబాద్, రంగారెడ్డి తర్వాత నల్లగొండ ముందుంది.

కార్డులో ఎంతమంది సభ్యులున్నా..

జిల్లాలోని 994 రేషన్‌షాపుల పరిధిలో ఈకేవైసీ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే అన్ని రకాల కార్డుల్లో ఎంతమంది సభ్యులుంటే వారందరి వేలిముద్రలను డీలర్లు సేకరిస్తున్నారు. అయితే జిల్లాలో చాలాచోట్ల వృద్ధులు, చిన్నపిల్లల ఈకేవైసీ చేసుకునే సందర్భంలో వారి వేలిముద్రలు పడడం లేదు. దీంతో వృద్ధులు, చిన్నపిల్లల ఐరీస్ తీసుకుంటున్నా సరిపోలని పరిస్థితి నెలకొంది. అయితే ఒక వైపు వేలిముద్రలు, మరోవైపు ఐరీస్ రాకపోవడంతో వృద్ధులు, చిన్నపిల్లల విషయంలో ఆయా కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చిన్నపిల్లలు, వృద్ధుల పేర్లు రేషన్ కార్డుల నుంచి తొలగిస్తారా..! వారికిచ్చే బియ్యం వస్తాయా లేదా అన్న ఆందోళన కార్డుదారుల్లో నెలకొంది.

దరఖాస్తుల ఆహ్వానం

మోత్కూరు: 108 వాహనాల్లో సేవలు అందించడానికి హాస్పిటల్ బేస్డ్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, డిస్ట్రిక్ట్ మేనేజర్ పోస్టుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ సంస్థ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాస్పిటల్ బేస్డ్ మెడికల్ టెక్నీషియన్ పోస్టుకు బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం, ఎంపీహెచ్‌డబ్ల్యూ పూర్తి చేసి 26 ఏళ్ల పైబడిన వారు అర్హులని పేర్కొన్నారు. మేనేజర్ పోస్టుకు బీటెక్ మెకానికల్ పూర్తి చేసి ఐదేళ్ల అనుభవంతో పాటు 26 ఏళ్ల పైబడిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 25న జిల్లా కేంద్రం ఆస్పత్రిలోని 108 కార్యాలయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్‌లతో నేరుగా హాజరు కావాలని, వివరాలకు ఫోన్ 8008935522 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

యాదాద్రిలో ఊంజలి సేవ

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఊంజలి సేవోత్సవం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఆలయ మాఢ వీధుల్లో భక్తుల మధ్యన సేవను ఊరేగించారు. ఆండాళ్ అమ్మవారిని ఊరేగిస్తున్న సమయంలో మహిళ భక్తులు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం అద్దాల మండపంలో అమ్మవారిని అధిష్ఠించి ఊంజలి సేవోత్సవాన్ని చేపట్టారు. ఆండాళ్ అమ్మవారికి ఇష్టమైన నాథ స్వరాన్ని వినిపించారు. అనంతరం హారతినిచ్చారు. ఇక శ్రీస్వామి వారికి ఉదయం నుంచి రాత్రి వరకు నిత్య కైంకర్యాలు కొనసాగాయి.

అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి



కొండమల్లేపల్లిలో మానవహారం నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

కొండమల్లేపల్లి: అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా శుక్రవారం కొండమల్లేపల్లిలో అంగన్‌వాడీలు భారీ ర్యాలీ నిర్వహించి, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12రోజులుగా సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. కార్యక్రమంలో కోట్ల శోభ, అరుంధతి, విజయలక్ష్మి, పద్మ, సంపూర్ణ, రజిత, విజయ, జ్యోతి, కవిత, రాధిక, వెంకటమ్మ, సులోచన, అనురాధ, జయంతి, కవిత, పార్వతి, విజయ, ధనమ్మ, కవిత, జయమణి, జ్యోతి పాల్గొన్నారు.

పత్తి చేలకు ఢోకా లేదు!



సాగర్ తిరుమలగిరి మండలం గాత్‌తండాలో పత్తిచేనులో నిలిచిన వర్షపునీరు

- రెండు రోజులుగా కురుస్తున్న వర్షం
- అంతటా ఆశాజనకంగా చేలు
- ప్రస్తుతం పూత, కాయ దశలో..
- రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

నల్లగొండ అగ్రికల్చర్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి పత్తిచేలకు ఢోకాలేదని రైతులు ఆనందపడుతున్నారు. ఈ వానాకాలం సీజన్ ప్రారంభంలో కురిసిన వర్షాలకు రైతులు పత్తి విత్తనాలు విత్తుకున్నారు. అయితే అడపాదడపా కురిసిన వర్షాలకు విత్తనాలు మొలకలొచ్చాయి. ఆగస్టు చివరి వారం వరకు వరుణుడు కరుణించకపోవడంతో పత్తిచేలు వాడుబట్టాయి. దీంతో తమ కళ్ల ముందే పత్తిచేలు ఎండిపోతుండడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో ఈనెల మొదటి వారంతోపాటు, రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు పత్తిచేలకు జీవం పోశాయి. ఎండిపోతున్న దశలో వర్షాలు కురవడంతో ప్రస్తుతం తమ చేలు ఆశాజనకంగా ఉన్నాయని రైతులు అంటున్నారు.

5.82లక్షల ఎకరాల్లో సాగు..

జిల్లా వ్యాప్తంగా వానాకాలంలో 5,82,801 ఎకరాల్లో పత్తిపంటను సాగు చేశారు. దున్నకాలు, విత్తనాలు, ఎరువులు, గింజలు పెట్టడానికి కూలీల ఖర్చులు ఇలా రైతులు ఎకరానికి కనీసం రూ.20వేల వరకు పెట్టుబడులు పెట్టారు. తీరా పత్తి చేలకు గుంటకలు కొట్టి ఎరువులు పెట్టుకునే సమయంలో వర్షాలు లేకపోవడంతో పూతదశలోనే వాడుపట్టి ఎదుగుదల లేకుండా నిలిచిపోయాయి. దీంతో పెట్టిన పెట్టుబడులు కూడా రావేమోనని రైతులు ఆందోళనలో పడ్డారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. పత్తి చేలకు కలుపు తీసుకుని కాంప్లెక్స్ ఎరువులు, యూరియాను పెట్టుకున్నారు. మంచి అదునులో ఎరువులు వేసిన కారణంగా ప్రస్తుతం పత్తి మొక్కలు ఏపుగా పెరిగాయి. కొన్ని ప్రాంతాల్లో పూత దశలో ఉండగా సీజన్ ఆరంభంలోనే గింజలు పెట్టుకున్న చేలు ప్రస్తుతం కాయదశలో ఉన్నాయి. ప్రస్తుతం చేలను చూస్తే రైతులకు పెట్టుబడులపై భరోసా ఏర్పడింది. ఈ నెలలో మరోమారు.. వచ్చే నెలలో ఒకటి రెండు సార్లు వర్షాలు కురిస్తే పత్తిచేలకు ఢోకా ఉండదని రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

నాంపల్లి మండలంలో అత్యధికంగా..

జిల్లాలో అత్యధికంగా నాంపల్లి మండలంలో రైతులు 49,500 ఎకరాల్లో పత్తిపంటను సాగు చేశారు. అలాగే గుర్రంపోడులో 46,100 ఎకరాలు, చింతపల్లి మండలంలో 44,100, చండూరులో 39,000, మునుగోడులో 38,250, దేవరకొండలో 38వేలు, మర్రిగూడలో 29,658, చందంపేటలో 28,245, నార్కట్‌పల్లిలో 24,257, పెద్దవూరలో 23,050, తిరుమలగిరిసాగర్‌లో 20,279, చిట్యాల మండలంలో 23,806 ఎకరాల్లో పత్తి సాగుచేశారు.

"పత్తి చేలు ఏపుగా పెరిగాయి



ఇటీవల కురిసిన వర్షాలకు జిల్లా వ్యాప్తంగా పత్తిచేలు ఏపుగా పెరిగాయి. కొన్ని ప్రాంతాల్లో పూత, మరికొన్ని ప్రాంతాల్లో కాయదశలో ఉన్నాయి. ఈ నెలాఖరులో మరోసారి వర్షం కురిస్తే పత్తిచేలకు ఢోకా ఉండదు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులు ఆనందంగా ఉన్నారు.

– పాల్వాయి శ్రవణ్‌కుమార్, డీఏఓ

జిల్లాలో గురువారం ఉదయం నుంచి శుక్రవారం ఉదయం వరకు కురిసిన వర్షం వివరాలు(మి.మీ.లలో)

కనగల్	72.7	మిర్యాలగూడ	46.3	చండూరు	38.0	వేములపల్లి	30.6
నకిరేకల్	63.0	మాడుగులపల్లి	45.8	కేతేపల్లి	37.7	చింతపల్లి	30.5
అనుముల హాలియా	56.2	పీఏపల్లి	43.9	అడవిదేవులపల్లి	37.0	గట్టుప్పల్	26.5
తిప్పర్తి	50.5	త్రిపురారం	43.2	నార్కట్‌పల్లి	36.8	మునుగోడు	24.5
నిడమనూరు	47.1	మర్రిగూడ	41.1	నాంపల్లి	36.3	చిట్యాల	22.0
నేరెడుగొమ్ము	46.5	కట్టంగూరు	39.6	నల్లగొండ	35.9	కొండమల్లేపల్లి	18.8
		చందంపేట	38.7	తిరుమలగిరిసాగర్	35.7	దేవరకొండ	15.8
		గుర్రంపోడు	38.6	దామరచర్ల	35.3	శాలిగౌరారం	6.4
		పెద్దవూర	38.3	గుండ్లపల్లి	34.6	సగటు వర్షపాతం	37.9

వజ్రాల విక్రయం పేరిట కుచ్చుటోపీ

- నకిలీ వజ్రాలు చూపించి రూ.లక్షలు వసూలు
- త్రిపురారం మండలంలో ఆలస్యంగా వెలుగులోకి
- మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు


బాధితులకు ముఠా సభ్యులు చూపిన నకిలీ వజ్రాలు ఇవే..

మిర్యాలగూడ టౌన్, త్రిపురారం : వజ్రాల విక్రయం పేరిట ఓ ముఠా అమాయకులను మోసగించి రూ.లక్షలు వసూలు చేసింది. నల్లగొండ జిల్లా త్రిపురారం మండలంలో ఆలస్యంగా శుక్రవారం ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. త్రిపురారం మండల కేంద్రానికి చెందిన చొల్లేటి శ్రీనివాస్, నవ్య దంపతులు మిర్యాలగూడలో బంగారం ఆభరణాల తయారీ దుకాణం నిర్వహిస్తున్నారు. త్రిపురారం మండలం సీత్యాతండాకు చెందిన ధనావత్ బాలు ఏడాది క్రితం శ్రీనివాస్ బంగారం దుకాణానికి వెళ్లి అవసరం నిమిత్తం నాగుపాము ఆకారంలో ఉన్న బంగారు ఉంగరాన్ని విక్రయించాడు. ఉంగరం వినూత్న రీతిలో ఉండడంతో ఎక్కడ తయారు చేయించారని శ్రీనివాస్.. ధనావత్ బాలును ఆరా తీశాడు. తన దగ్గర ఉన్న వజ్రాలతో పాటు వచ్చిందని, ప్రత్యేక కెమికల్‌తో శుభ్రం చేయగా ఇలా మారిందని బాలు బంగారం దుకాణం నిర్వాహకుడికి చెప్పాడు.

15రోజుల తర్వాత వెళ్లి..

ఉంగరం విక్రయించిన 15రోజుల తర్వాత ధనావత్ బాలు తన తండాకే చెందిన ఉషానాయక్‌తో పాటు హైదరాబాద్‌కు చెందిన ఖాలిద్‌తో కలిసి శ్రీనివాస్ బంగారు ఆభరణాల తయారీ దుకాణానికి వెళ్లాడు. తమ దగ్గర వజ్రాలు ఉన్నాయని, వాటి విలువ రూ.200కోట్ల వరకు ఉంటుందని, ప్రత్యేక రసాయనాలతో శుద్ధి చేస్తే మంచి ధర వస్తుందని చెప్పారు. వజ్రాలు మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలోని ఓ ఇంట్లో ఉన్నాయని చెప్పారు. శ్రీనివాస్‌ను తమ వెంట తీసుకెళ్లి నకిలీ వజ్రాలను చూపించారు. వీటిని ప్రత్యేక రసాయనాలతో మెరుగుపర్చాలని, డబ్బులు కావాలని, అందుకు ప్రతిఫలంగా రెండింతలు వజ్రాలు ఇస్తామని నమ్మబలికారు. తమ మండలానికి చెందిన వ్యక్తులే అని శ్రీనివాస్ వాటిని పరిశీలించకుండా విడతల వారీగా రూ.37.50లక్షల వరకు ఆ ముఠా సభ్యులకు ముట్టజెప్పాడు. అప్పటినుంచి ముఠా సభ్యులు కెమికల్ రావడానికి ఆలస్యం అవుతుందని బాధితులకు చెబుతూ వస్తున్నారు. ఇటీవల బాధితులు డబ్బులు కావాలని ముఠా సభ్యులను నిలదీయడంతో తమకే నకిలీ వజ్రాలు వచ్చాయని, మోసపోయామని బుకాయించారు. దీంతో బాధితులు ఇటీవల మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ముఠా సభ్యులు త్రిపురారం మండలంలో మరికొందరి వద్ద కూడా లక్షల రూపాయలు ఇదే తరహాలో మోసగించి వసూలు చేసినట్లు తెలిసింది. నిందితులు పరారీలో ఉన్నారని, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ దోరేపల్లి నర్సింహులు తెలిపారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
O.A. No. 191 of 2023
BETWEEN
HDFC Bank Ltd., ...Applicant
AND
Mr. Pulakaram Anjaiah & Others ...Defendents
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. Mr. Pulkaram Saidulu, S/o. Pulkaram Anjaiah, Munugoda, Marcalam, Nalgonda, Telangana - 508114.
Please take the summons in the above O.A. No. 191 of 2023 filed by the Applicant for Recovery of money of Rs. 20,80,223.27/- (Rupees Twenty Lakhs Eighty Thousand Two Hundred Twenty Three and Twenty Seven Paise Only) against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Saakshi" a Telugu Daily Newspaper having circulation against all the Defendants and posted the matter to 26-10-2023.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 26.10.2023 at 10.30 a.m at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad in person or by an Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 15th Day of September, 2023.
(By order of the Court)
Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad

అప్పుల బాధతో ఉరేసుకుని రైతు బలవన్మరణం


లక్ష్మయ్య మృతదేహం

పెద్దవూర: అప్పుల బాధ తాళలేక ఓ రైతు బలవన్మరణానికి పాల్పడ్డాడు. పెద్దవూర మండలం రామన్నగూడెం గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. రామన్నగూడెం గ్రామానికి చెందిన తూళ్ల లక్ష్మయ్య(45) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తనకున్న రెండెకరాల భూమితో పాటు మరో ఐదు ఎకరాలను కౌలుకు తీసుకుని పత్తి, మిరప పంటలను సాగు చేస్తున్నాడు. అధిక పెట్టుబడులు పెట్టి పంట సాగు చేసినా సరైన దిగుబడులు రాక పంట అక్కరకు రాలేదు. పెట్టుబడులు కూడా వెళ్లలేదు. దీంతో కౌలుతో పాటు పెట్టుబడికి రూ.3.5 లక్షలు అప్పులు అయ్యాయి. ఈ యేడాదైనా చేసిన అప్పులు తీర్చుదామన్న ఆశతో ఏడు ఎకరాల్లో మిరప పంటను సాగు చేశాడు. సకాలంలో వర్షాలు కురవకపోవడంతో మొక్కలు చాలా వరకు ఎండిపోయాయి. ఇప్పటికే ఎకరాకు రూ.15వేలకు పైగా పెట్టుబడి అయ్యింది. మొత్తం అప్పులు రూ.6లక్షల వరకు అయ్యాయి. అప్పులు ఇచ్చిన వ్యక్తులు డబ్బులు ఇవ్వాలని గట్టిగా నిలదీయడంతో వాటిని తీర్చే మార్గం కనిపించకపోవడంతో మనస్తాపానికి గురైన లక్ష్మయ్య గురువారం సాయంత్రం తన వ్యవసాయ పొలంలోని వేప చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పొలానికి వెళ్లి వస్తానని వెళ్లిన వ్యక్తి రాత్రి తొమ్మిది అయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా చేనులోని వేపచెట్టుకు ఉరివేసుకుని విగతజీవిగా కనిపించాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నాగార్జునసాగర్ కమలానెహ్రూ ఆసుపత్రికి తరలించారు. మృతుడుకి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ అజ్మీరా రమేష్ తెలిపారు.

24న 'మిర్యాలగూడ రైస్ మిల్లర్స్' ఎన్నికలు

మిర్యాలగూడ : మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఈ నెల 24న నిర్వహించాలని పాలకవర్గం నిర్ణయించింది. ఎన్నికల అధికారిగా ప్రభుత్వ కేఎన్ఎం డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పందిరి రవీందర్ వ్యవహరించనున్నట్లు మిల్లర్స్ పాలకవర్గ సభ్యులు శుక్రవారం తెలిపారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరగనున్న రైస్ మిల్లర్స్ ఎన్నికలకు జిల్లాలోని మిల్లర్స్, వ్యాపార, వాణిజ్య వర్గాల చూపు మిల్లర్స్ కార్యవర్గంపైనే ఉంటుంది. ఎన్నికలు ఏకగ్రీవం చేసేందుకు రాష్ట్ర మిల్లర్స్ సంఘం నాయకులు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అవి ఫలించేలా కనిపించడం లేదు. ప్రధాన కార్యవర్గానికి మిల్లర్లు పోటీకి సై అంటున్నారు. రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు, కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, కోశాధికారి పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. కార్యవర్గ సభ్యులను అందరి ఏకాభిప్రాయంతో డ్రా పద్ధతిలో ఎన్నుకోనున్నారు. అధ్యక్ష పదవికి ప్రస్తుత అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పదవికి ప్రస్తుత కార్యదర్శిగా ఉన్న భోగవెల్లి వెంకటరమణచౌదరి పోటీ చేస్తుండడంతో వారిపై పోటీ చేసేందుకు శుక్రవారం రాత్రి వరకు ఏ ఒక్కరూ ముందుకు రాలేదు. ఉపాధ్యక్ష పదవికి ప్రస్తుత ఉపాధ్యక్షుడు గుడిపాటి శ్రీనివాస్, మాజీ ఉపాధ్యక్షుడు రేపాల మధుసూదన్, గంటా సంతోష్‌రెడ్డిలు పోటీ చేయనున్నట్లు ప్రకటించి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కార్యదర్శి పదవికి ప్రస్తుత కార్యదర్శి రంగా లింగయ్యతోపాటు గుడిపాటి అప్పారావు, మాశెట్టి శ్రీనివాస్‌లు పోటీ చేయనున్నట్లు తెలిసింది. కోశాధికారి పదవికి ప్రస్తుత కోశాధికారి పైడిమర్రి సురేష్‌తోపాటు ఎస్‌వీటీ రైస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత వెంకటేశ్వర్లు, చిల్లంచర్ల శ్రీనివాస్‌గ పోటీ చేయనున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం జరగనున్న ఎన్నికలకు 85 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈనెల 24న ఉదయం 10గంటలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుందని, నామినేషన్ల స్వీకరణ, వెంటవెంటనే ఉపసంహరణ, మధ్యాహ్నం 12గంటల నుంచి 2గంటల వరకు అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శుల, కోశాధికారి, ప్రధాన కార్యవర్గం ఎన్నికలు జరగనున్నాయి. మధ్యాహ్నం 3గంటల తరువాత కౌంటింగ్, అనంతరం విజేతల పేర్లు ప్రకటించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు మిర్యాలగూడలో రైస్ మిల్లర్స్ ఎన్నికలు జరుగుతుండడంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

నేడు, రేపు ఈఎన్‌టీ డాక్టర్ల రాష్ట్ర స్థాయి సదస్సు


మాట్లాడుతున్న ఈఎన్‌టీ డాక్టర్లు


మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణంలో తొలిసారిగి ఈఎన్‌టీ (చెవి, ముక్కు, గొంతు) డాక్టర్ల 8వ రాష్ట్ర స్థాయి సదస్సు ఈనెల 23, 24 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఏఓఐ టీఎస్ సౌత్ జోన్ ప్రెసిడెంట్, సదస్సు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ శేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్పీ కన్వెన్షన్ హాల్‌లో జరిగే ఈ సదస్సుకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి సుమారు 500 మంది డాక్టర్లతోపాటు పీజీ మెడిసిన్ చదివే విద్యార్థులు హాజరవుతున్నట్లు చెప్పారు. వైద్య రంగంలో నూతనంగా వచ్చే పరికరాలు, ఆపరేషన్లు, టెక్నాలజీపై ఇందులో చర్చించనున్నట్లు తెలిపారు. సదస్సులో హాజరైన డాక్టర్లు పీజీ విద్యార్థులు ఆపరేషన్ చేసే విధానాన్ని పరిశీలిస్తారని పేర్కొన్నారు. దీనికి ముఖ్య అతిథులుగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి, స్థానిక మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్‌లు హాజరుకానున్నట్లు తెలిపారు. సదస్సులో పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రజెంటేషన్ ఇచ్చిన 15 మంది డాక్టర్లకు గోల్డ్ మెడల్స్‌ను అందిస్తామని వెల్లడించారు. సమావేశంలో డాక్టర్లు రాజేష్, నాగవర్ధన్‌రెడ్డి, వంశీ పాల్గొన్నారు.

దంపతులను ఢీకొట్టిన వాహనం గుర్తింపు ?

- సీసీ కెమెరాల ఆధారంగా బొలేరో డ్రైవర్ అరెస్ట్

నల్లగొండ క్రైం : నల్లగొండ పట్టణ శివారు పానగల్‌కు చెందిన దంపతుల మృతికి కారణమైన వాహనాన్ని టుటౌన పోలీసులు గుర్తించారు. రోడ్డు ప్రమాదానికి కారణమైన బొలేరో వాహన డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిసింది. నల్లగొండ పట్టణంలోని బోయవాడకు చెందిన గుండెబోయిన రాజు బొలేరో డ్రైవర్‌గా పనిచేస్తూ కోదాడలో ఉంటున్నాడు. ఈ నెల 19న భార్యాపిల్లలతో కలిసి వెళ్తూ పానగల్ ప్రధాన తూము దాటి తర్వాత చందనపల్లి రోడ్డులో అకస్మాత్తుగా కుక్క అడ్డురావడంతో వాకింగ్ వెళ్తున్న పానగల్‌కు చెందిన దంపతులు విష్ణు, స్వప్నను ఢీకొట్టి వెళ్లిపోయినట్లు పోలీసుల వద్ద రాజు ఒప్పుకున్నట్లు తెలిసింది. ప్రమాదంలో దంపతులిద్దరూ మృతిచెందిన విషయం తెలిసింది. సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు బొలేరో వాహనాన్ని గుర్తించి డ్రైవర్ రాజును గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

అర్హులకే దళితబంధు ఇవ్వాలి


దత్తప్పగూడెంలో ఆందోళన చేస్తున్న దళితులు

మోత్కూరు : అర్హులకే దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామ దళితులు శుక్రవారం స్థానికంగా జాతీయ రహదారిపై ఆందోళన నిర్వహించారు. దళిత బంధు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. గ్రామంలో 100కు పైగా దళిత కుటుంబాలు ఉండగా అధికార పార్టీ కార్యకర్తలకే ఇచ్చారని, పార్టీ నాయకుల సూచన మేరకే ఎంపిక చేశారన్నారు. నిజమైన లబ్ధిదారులను అధికారుల సమక్షంలో గుర్తించి దళితబంధు ఇవ్వాలని, అనర్హుల ఎంపికను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళితులు ముక్కెర్ల సోమయ్య, తొంట నరేందర్, మాతంగి నర్సింహ, చింత చంద్రయ్య, చింద యాదమ్మ, ముక్కెర్ల బుచ్చమ్మ, ఇటికాల ఎల్లమ్మ, పద్మ, ఎల్లంకి స్వామి, ముక్కెర్ల నరేష్, మత్స్యగిరి, యశ్వంత్, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

గణేశ్ పేరిట ఓటుకు దరఖాస్తు !


ఓటు కోసం ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తు

చండూరు: గట్టుప్పల్ మండల కేంద్రంలో గణేశ్ (నవ రాత్రుల సందర్భంగా) పేరిట ఓ వ్యక్తి ఓటు హక్కు కోసం దరఖాస్తు చేయడంతో అధికారులు అవాక్కయ్యారు. కావాలని చేసిందేనని తహసీల్దారు లావణ్య ఆ ఓటును రిజెక్ట్ చేశారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. దరఖాస్తు దారుడు .. గణేష్ అందరి ఇంటి పేరు, పురుషుడు, పుట్టిన తేదీ 12-05-1900, తండ్రి శంకర్ అందరి ఇంటి పేరు, వయస్సు 123, ఇంటి నంబర్ కైలాసం, గ్రామం కైలాసం, పోస్టాఫీస్ కైలాసం, మండలం గట్టుప్పల్, నియోజకవర్గం మునుగోడు, జిల్లా నల్లగొండ, పిన్ కోడ్ 5,00,000 అనే అడ్రస్‌తో ఈనెల 19వ తేదీన ఓటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నాడు. ఫొటో సైతం గణేష్ విగ్రహం పెట్టడం గమనార్హం.

వేర్వేరు చోట్ల ఇద్దరి ఆత్మహత్య

నల్లగొండ క్రైం : వేర్వేరు చోట్ల ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. నల్లగొండ పట్టణంతో పాటు రాజాపేట మండల పరిధిలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నీలగిరి పట్టణంలోని ఎన్‌టీఆర్ నగర్‌కు చెందిన వేణు కుమార్తె ప్రసన్న(17) గత విద్యా సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసింది. ఎంసెట్‌లో సరైన ర్యాంక్ రాకపోవడంతో ఎంబీబీఎస్‌లో చేరలేకపోయింది. అప్పటినుంచి మనో వేదనతో ఇంటి వద్దే ఉంటోంది. గురువారం సాయంత్రం తల్లి పక్కింటికి, తండ్రి బయటికి వెళ్లిన సమయంలో ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకుంది. కొద్దిసేపటి తర్వాత తల్లి ఇంటికి రాగా ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. భర్తకు ఫోన్ చేయగా వెంటనే వచ్చి ప్రసన్నను ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు టుటౌన్ ఎస్‌ఐ నాగరాజు తెలిపారు.

రాజాపేటలో యువతి..

రాజాపేట : రాజాపేటకు చెందిన ఎర్ర రామచంద్రం కుమార్తె కళ్యాణి (22) డప్పు కళాకారిణి. డప్పు కొడుతూ జీవనోపాధి పొందుతూ ఉండేది. కళ్యాణి కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా మనస్తాపానికి గురై ఈ నెల 19న పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించి చికిత్స నిర్వహించారు. ఇంటికి వచ్చాక పరిస్థితి విషమించి కళ్యాణి శుక్రవారం మృతిచెందింది. కళ్యాణి సత్తమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

పెన్‌పహాడ్: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. మునగాల మండలం నారాయణగూడేనికి చెందిన దూత సైదులు (32) తన సొంత పనిమీద శుక్రవారం గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామానికి బైక్‌పై వెళ్తున్నాడు. ఈ సమయంలో సింగారెడ్డిపాలెం గ్రామ శివారు మూలమలుపు వద్ద అతివేగంగా వస్తున్న ట్రాక్టర్ సైదులు బైక్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి తల్లి యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నర్సింగ్ వెంకన్నగౌడ్ తెలిపారు.

ఎల్‌ఐసీ ఏజెంట్లకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి


సూర్యాపేటలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎల్‌ఐసీ ఏజెంట్ల సంఘం నాయకులు

భానుపురి (సూర్యాపేట) : ఎల్‌ఐసీ ఏజెంట్లకు వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఎల్‌ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌వీఎన్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎల్‌ఐసీ కార్యాలయ ఆవరణలో జరిగిన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వ విధానాలతో ఎల్‌ఐసీ సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. బీమా రంగంలోని అన్ని లావాదేవీలపై జీఎస్టీని తీసివేయాలన్నారు. ఎల్‌ఐసీని ప్రభుత్వ రంగంలో ఉంచడానికి ఎల్‌ఐసీ చట్టంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాలకులు ఏజెంట్లను అసంఘటిత కార్మికులుగా గుర్తించి కేరళ తరహాలో పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం పలు డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 9వ తేదీన నిర్వహించే చలో జోనల్ ఆఫీస్ ధర్నా కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎల్‌ఐసీ ఏవోఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తస్నీరు కుమార్, కోశాధికారి కొత్తపల్లి రామ నరసయ్య, సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షుడు నలప రాజు సైదులు, ప్రధాన కార్యదర్శి, వరంగల్ డివిజన్ అధ్యక్షుడు తల్లూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కమటం సైదులు, డివిజన్ నాయకుడు సంగం వెంకటేశ్వర్లు, ప్రజ్ఞాపురం శివశంకర్, సూర్యాపేట జిల్లా కన్వీనర్ మరకల వెంకట్ రెడ్డి, నల్లగొండ బ్రాంచ్ కోశాధికారి సుంకి దేవేందర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఖమ్మంపాటి సైదులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి రైతు మృతి

కనగల్ : చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు ఓ రైతు మృతిచెందాడు. కనగల్ మండలం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కనగల్ మండలం బండమీదిగూడేనికి చెందిన కుంటిగొర్ల ఇద్దయ్య(58) గ్రామంలోని మర్రికుంట చెరువులోకి చేపలు పట్టేందుకు గురువారం ఉదయం 11గంటల ప్రాంతంలో వెళ్లాడు. రాత్రి అవుతున్నా ఇంటికి తిరిగి రాకపోవడంతో గ్రామస్తులు వెతుకుతున్న క్రమంలో చెరువు ఒడ్డున ఇద్దయ్య చెప్పులు, బట్టలు కనిపించాయి. చెరువులోకి దిగి చూడగా చేపల వలకు చిక్కుకొని ఇద్దయ్య అప్పటికే మృతిచెందినట్లు గుర్తించారు. మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడు సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ అంతిరెడ్డి తెలిపారు.

పత్రికా ప్రకటన

గవర్నమెంట్ మెడికల్ కాలేజి నల్లగొండ నందు పొరుగు సేవల క్రింద ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా వివిధ రకాల పోస్టులకు నియమించడానికి నోటిఫికేషన్ జారీ చేయనైనది. ఇట్టి పోస్టులకు తగిన అర్హతలు గల అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానించనైనది. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 23-09-2023 నుండి 27-09-2023 వరకు ఉదయం 10:00 గం॥లకు నుండి సాయంత్రం: 5:00 గం॥లకు వరకు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఏజెన్సీ, 8-1-304, గొల్లగూడ, నల్లగొండ యందు దరఖాస్తులు స్వీకరించబడును. అర్హత గల అభ్యర్థులు వయోపరిమితి 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల వరకు, SC, ST అభ్యర్థులకు 4 సం॥ల వయోపరిమితి సడలింపు, మెరిట్ మరియు నిబంధనల ప్రకారం ఎంపిక చేయబడును.

Government Medical College Nalgonda

S.No.	Post Name	No. of Post	Qualification
1	Stenographer	1	Degree Shorthand Lower Type Writing (English higher/Telugu lower)
2	Steno Typist	7	Degree Shorthand Lower Type Writing (English higher/Telugu lower)
3	Lab Attendent	18	DMLT/MLT with one year clinical training Certificate
4	Record Clerk/Record Asst	4	Any Degree with MS Office
5	Book Bearer	1	Degree with BLIC
6	Dark Room Assistants	5	Intermediate with Dark Room Training Certificate
7	Blood Bank Technician	6	DMLT or B.sc (MLT) with 1Year Experience in Blood Bank
8	Store Keeper	2	Intermediate with MS Office
9	Attendants	3	SSC Pass
10	Ward boys	12	SSC Pass with First AID Certificate
11	Supervisor/Head Dhobi	2	SSC pass with Experience Certificate
12	Dhobi	5	SSC Pass cast Certificate
13	Packer	5	SSC Pass
14	Barber	1	SSC pass with Experience Certificate
15	Blacksmith	1	SSC pass with Experience Certificate
16	Barber	2	SSC Pass cast Certificate
17	Tailor	1	SSC pass Tailoring Technician (ITI)Certificate
18	Electrician Foreman	1	SSC with ITI Certificate
19	Electrician	3	SSC with ITI Certificate
20	Plumber	1	SSC with ITI Certificate
21	A/C Technician	1	Intermediate-AC Technician (ITI) Certificate
22	Drivers	1	SSC with Driving license and badge number(5 years Experience)
23	Mali	3	SSC pass
24	Manifold Supervisor	1	Intermediate With ITI Certificate
25	Gas Operators	4	SSC with ITI Compressor technician/Refrigerator Mechanic
26	Stretcher Bearer	4	SSC pass with experience
27	Receptionist Cum Clerk	1	Degree With MS Office
28	Male Nursing Orderly	4	SSC With First AID Certificate with Experience
29	Sweepers	11	SSC pass
30	Office Subordinate	8	Intermediate pass
	Total	120	

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (APGVB) రీజనల్ ఆఫీస్, నల్లగొండ.

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ తెలుపబడిన మా శాఖల యందు ఖాతాదారులు బంగారు ఆభరణములు తాకట్టు పెట్టి ఋణములు పొందియున్నారు. అట్టి ఋణం మొత్తం సకాలంలో చెల్లించవలసిందిగా నోటీసులు పంపియున్నాము. గడువులోగా ఋణం చెల్లించని కారణంగా తనఖా పెట్టిన బంగారు ఆభరణములను "ఎక్కడ ఎలాగ ఉన్నవి అలాగే" అనే ప్రాతిపదికపై ఈ క్రింద తెలియజేసిన శాఖలలో 1) త్రిపురారం, నిడమనూరు, ఎ.డి.పల్లి, దామరచర్ల, మిర్యాలగూడ, అగ్ మోత్కూర్ శాఖలకు సంబంధించిన ఆభరణములను మిర్యాలగూడెం క్లస్టర్ బ్రాంచ్‌లో, 2) దేవరకొండ, చింతపల్లి, అంగడిపేట, పి.ఎ.పల్లి, పెద్దవూర శాఖలకు సంబంధించిన ఆభరణములను కె మల్లేపల్లి క్లస్టర్ బ్రాంచ్‌లో, 3) పి.యస్.ఆర్.సెంటర్ సూర్యాపేట, తుంగతుర్తి శాఖకు సంబంధించిన ఆభరణములను పి.యస్.ఆర్ సెంటర్ సూర్యాపేట క్లస్టర్ బ్రాంచ్‌లో, 4) నార్కెట్‌పల్లి శాఖకు సంబంధించిన ఆభరణములను నార్కెట్‌పల్లి క్లస్టర్ బ్రాంచ్‌లో, 5) ఈదులూరు శాఖకు సంబంధించిన ఆభరణములను ఈదులూరు క్లస్టర్ బ్రాంచ్‌లో, 6) విజయపురి శాఖకు సంబంధించిన ఆభరణములను విజయపురి క్లస్టర్ బ్రాంచ్‌లో ది. 30-09-2023 (శనివారం) సా॥ 5-00 గం॥లకు వేలం నిర్వహించబడును.

క్రమ సంఖ్య	అకౌంట్ నెం.	ఋణగ్రహీత పేరు, తండ్రి / భర్త పేరు, చిరునామా	బరువు గ్రాములలో
		త్రిపురారం శాఖ	
1.	73192303706	పసులేటి నాగమణి, భర్త: వెంకటేశం, ముకుందాపురం గ్రా॥, కంపాసాగర్ పోస్ట్	11.2
2.	73192585189	దాసరి ఆదివయ్య, తండ్రి: సత్తయ్య, కంపాసాగర్ గ్రా॥	10.4
3.	73192642774	దాసరి యల్లమ్మ, భర్త: ఆదివయ్య, కంపాసాగర్ గ్రా॥	30.5
		అగ్ మోత్కూర్ శాఖ	
1.	73192040020	కాటం జానయ్య, తండ్రి: లింగయ్య, చిరుమర్తి	34.65
		పెద్దవూర శాఖ	
1.	73191435076	భాసిరెడ్డి మేఘశ్యాంరెడ్డి, తండ్రి: కృష్ణారెడ్డి, పిన్నవూరు	110.01
		పి.యస్.ఆర్.సెంటర్ శాఖ	
1.	73191966829	గుగులోత్ పొచ్యా, తండ్రి: వాల్యా, జయరాంతండా, సూర్యాపేట.	24.1
2.	73192378263	గుగులోత్ పద్మ, భర్త: రాములు, గిస్యాతండా	3.97
3.	73192500385	పందిరి భవాని, భర్త: పుల్లయ్య, బి.వి. కాలనీ	36
		దేవరకొండ శాఖ	
1.	73204975021	రమావత్ మంగుతా, భర్త: భీముడు, టి.బి.తండా, మైనంపల్లి.	35.71
2.	73206015116	మెండి నారయ్య, తండ్రి: లింగయ్య, పదర, అమరాబాద్ మం॥	50
3.	73198550400	ఇస్లావత్ శ్రీను, తండ్రి: సక్రు, సరిరామతండా, మదమదక.	20.6
4.	73199146814	మాచర్ల బ్రహ్మం, తండ్రి: వెంకటేశ్వర్లు, దేవరకొండ.	68.72
5.	73207458034	మినావత్ సీతారాం, తండ్రి: బలరాం, సరిరాంతండా, మదమదక	14.98
6.	73193483540	బనావత్ బుజ్జి, తండ్రి: బావ్‌సింగ్, అచ్చంపేట, పట్టి.	54.56
		విజయపురి శాఖ	
1.	73199844229	షేక్ నాగూర్‌వలి, తండ్రి: పెద్దగులాంహుస్సేన్, నెల్లికల్.	30
2.	73200089025	జటావత్ పుల్లీ, భర్త: జయంధర్, జాల్ తండా.	18
3.	73201982871	రమావత్ శ్రీను, తండ్రి: మీట, వై.సి.తండా.	26
4.	73195280151	దుబ్బా శ్రీను, తండ్రి: కాశయ్య, నెల్లికల్.	99
		ఎ.డి.పల్లి శాఖ	
1.	73191857010	కుర్రా రమేష్, తండ్రి: కుర్రా సేవా, బల్నేపల్లి.	19
2.	73192281589	బండి శేషమ్మ, భర్త: పకీరయ్య, ఎ.డి.పల్లి.	38.6
3.	73192286713	చింతల మంగమ్మ, భర్త: పెద రామయ్య, ఎ.డి.పల్లి.	49.6
4.	73192306366	కొమ్ము ముత్యాలమ్మ, భర్త: ముత్యాలయ్య, ముదిమానిక్యం.	17.2
5.	73192323144	కుర్రా విజయ, భర్త: సేవా, జి.కె.తండా.	35
6.	73192374075	పెద్దింటి రమాదేవి, భర్త: గోవింద్, ఎ.డి.పల్లి.	10.9
7.	73192412138	రేణుకుంట్ల సోమయ్య, తండ్రి: వెంకయ్య, ముదిమానిక్యం.	35
8.	73192466194	మునికుంట్ల సాయిబాబా, తండ్రి: సైదయ్య, ములకచర్ల.	21
9.	73192533297	ఆంగోతు మణిశంకర్, తండ్రి: లక్‌పతి, తాడిచెట్టుతండా.	17
10.	73194852020	కొమ్ము ముత్యాలమ్మ, భర్త: ముత్యాలయ్య, ముదిమానిక్యం.	15
		దామరచర్ల శాఖ	
1.	73192568594	గాలం వెంకన్న, తండ్రి: సైదులు, దామరచర్ల.	69.45
2.	73198991922	గోవిందరాజు గోసుల, తండ్రి: నర్సయ్య, ఇరికిగుడెం, దామరచర్ల.	54.39
3.	73199022139	లావూరి బోజ్యా, తండ్రి: దుప్లా, వాచ్యతండా, దామరచర్ల.	47.06
4.	73202088338	బలుగూరి విజయకుమార్, తండ్రి: అబ్రహం, గుడెం, దామరచర్ల.	4.78
		చింతపల్లి శాఖ	
1.	73206624479	వాకిటి అలివేలు, భర్త: వెంకయ్య, కిష్టారంపల్లి.	32.1
		మిర్యాలగూడ శాఖ	
1.	73192175365	కుటల రాంబాబు, తండ్రి: నాగయ్య, మిర్యాలగూడ.	213.08
2.	73200117634	దీకొండ రాజా, తండ్రి: రత్నం, మిర్యాలగూడ.	21
3.	73204845300	చెలికంటి యాదగిరి, తండ్రి: సైదయ్య, వి.టి.పాలెం.	31.4
4.	73204890806	బోడ సురేష్‌నాయక్, తండ్రి: సక్రం, మిర్యాలగూడ.	19.23
		తుంగతుర్తి శాఖ	
1.	73198734103	తూము నాగరాజు, తండ్రి: మల్లయ్య, కేశవాపురం, అన్నారం.	29.89
		నిడమనూరు శాఖ	
1.	73191985406	అలివేలు చెరుకుపల్లి, భర్త: తిరుపతయ్య, బోగముంటలపాడు.	21.1
2.	73192405721	అయితరాజు వెంకటేశ్వర్లు, తండ్రి: కోటయ్య, నిడమనూరు.	53.2
3.	73192432289	మాతంగి సోలోమాన్, తండ్రి: పిచ్చయ్య, నిడమనూరు.	30
4.	73192450887	సైదయ్య జక్రిపోతుల, తండ్రి: వీరయ్య, వూటుకూరు.	20
5.	73192599974	ఆడెపు మంగమ్మ, భర్త: యాదయ్య, గుంటకగూడెం.	20
6.	73201871401	ముదిగొండ గిరిబాబు, తండ్రి: మారయ్య, సోమవారిగూడెం.	19.6
		నార్కెట్‌పల్లి శాఖ	
1.	73191429459	పులిగిల్ల అంజాలు, భర్త: పులిగిల్ల నర్సింహ, వెంకటేశ్వరబావి గ్రా॥, శౌండవాయి	30
		అంగడిపేట శాఖ	
1.	73192540771	కదారి లక్ష్మయ్య, తండ్రి: పర్వతాలు, పోల్కంపల్లి.	28.51
2.	73192651336	మద్దిమడుగు సునీత, భర్త: మూసా, అక్కంపల్లి.	30
3.	73191863523	రమావత్ గిరిబాబు, తండ్రి: రాంజీ, చింతలతండా.	30.3
		పి.ఎ.పల్లి శాఖ	
1.	73192130811	బొలుగొర్ల వెంకటేశం, తండ్రి: ముత్యాలు, పి.ఎ.పల్లి.	19.33
2.	73192444320	వడిత్యా కస్లీ, భర్త: దూద్యా, పెద అడిసర్లపల్లి.	30.4
		ఈదులూరు శాఖ	
1.	73201959568	జాల యాదయ్య, తండ్రి: వీరయ్య, ఈదులూరు, కట్టంగూరు.	28.9

వేలం నియమ నిబంధనలు :
1) వేలం APGVB పైన తెలిపిన క్లస్టర్ శాఖలలో జరుపబడును. 2. వేలంలో పాల్గొనదలచినవారు రూ॥ 10,000/- సెక్యూరిటీ డిపాజిట్ చేయవలెను. 3. పోటీదారు డబ్బు మొత్తం వెంటనే చెల్లించి ఆభరణములు తీసుకొనవలెను. 4. ఆభరణములు వేలం సమయములో మాత్రమే తనిఖీ చేసుకొనవలెను. 5. సరియైన విలువ రానిచో లేదా ఏ కారణము లేకుండా వేలం రద్దు చేయుటకు బ్రాంచి మేనేజర్‌కు అధికారం కలదు. 6. పాడుకున్నవారు అదనంగా 3% జి.యస్.టి. చెల్లించవలెను. మిగతా వివరాలకు ఆయా శాఖల బ్రాంచి మేనేజర్‌ను సంప్రదించగలరు.
ఇట్లు – రీజనల్ మేనేజర్, APGVB రీజనల్ ఆఫీస్, నల్గొండ.